APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:mgr_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# ఈస్టర్న్ పవర్ న్యూస్ లెటర్‌కు పీఆర్ఎస్ఐ అవార్డు

విశాఖపట్నం,ఫిబ్రవరి 14:ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ(ఏపీఈపీడీసీఎల్) ప్రచురిస్తున్న ఈస్టర్న్ పవర్ న్యూస్‌లెటర్‌కు జాతీయ స్థాయి భారత ప్రజా సంభందాల అవార్డు దక్కింది. అధివారం హైదరాబాద్‌లోని హెటల్ గ్రీన్ పార్కు లో జరిగిన 11వ ఆంధ్ర ప్రదేశ్ ప్రజా సంబందాల సమావేశాల్లో ప్రదానంచేశారు. కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వ ప్రజా సమాచార విభాగం అదనపు ఉప సంచాలకులు ఎం.వి.వి.ఎస్.మూర్తి, హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ ఎన్.ఎల్.నరసింహారావు, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ ఎడిటర్ డాక్టర్ సి.వి.నరసింహారెడ్డి దతితరులు అవార్డును సంస్థకు ప్రదానం చేశారు. సంస్థ తరపున కార్యక్రమానికి హాజరయిన డిప్యూటీ జనరల్ మేనేజర్-కార్పొరేట్ కమ్యూనికేషన్స్ కె.వి.ఆర్. ప్రసాద్ అవార్డును తరపున అందుకున్నారు. విశాఖపట్నం ఉత్తరాంధ్రా ఉభయగోవావరి జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్న విద్యుత్ పంపిణి రంగ సంస్థగా గతంలో ఎన్నో అవార్డులు అందుకున్న విషయం విధితమే. గతంలో సంస్థ నిర్వహిస్తున్న వెబ్‌సైట్‌కు జాతీయ స్థాయి ఉత్తమ వెబ్‌సైట్‌గా అవార్డులభించింది. ప్రస్తుతం సంస్థ నిర్వహిస్తున్న వార్త పత్రికకు ఉత్తమ జర్నల్‌గా అవార్డులభించింది. రాష్ట్ర ప్రజా సంబంధాల సంఘం ప్రతి ఏటా ఇచ్చిన అవార్డులకు పలు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పత్రికలు, వెబ్‌సైట్లకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏపీఈపీడీసీఎల్ పత్రిక ఉత్తమ అవార్డును దక్కించుకుంది.

## ఏపీఈపీడీసీఎల్ సంస్థ తరపున ఉత్తమ న్యూస్‌లెటర్ అవార్డు



ఈస్టర్న్ పవర్ న్యూస్ లెటర్-2010కు అవార్డును ప్రధానంచేస్తున్న పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్, ఏపీఈపీడీసీఎల్ తరపున అవార్డు అందుకుంటన్న డీజీఎం-సీసీ కె.వి.ఆర్.ప్రసాద్.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office/Visakhapatnam.

To
All the Buareue Chiefs/ Editors/Staff Reporters,
Print and Electronic Media,
Hyderabad and Visakhapatnam.